ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.05.2026 సమయం. 07.05

గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ఈ రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు.

2. సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణ ఉత్సవంలో భాగంగా ఈనెల 11న జరిగే పలు కార్యక్రమాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు.

3. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అమెరికా మద్దతుతో ప్రవేశపెట్టిన తీర్మాన ముసాయిదాను ఇరాన్ తిరస్కరించడంతో హోర్ముజ్ జలసంధి వద్ద ప్రతిష్టంభన మరింత తీవ్రమైంది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పై కోల్‌కతా నైట్ రైడర్స్,8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

------------------------------------

**WB - SWEARING-IN**

పశ్చిమ బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ఈ రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ మైదానంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్ర మంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు.

కాగా అంతకుముందు నిన్న సువేందు అధికారి రాష్ట్ర బీజేపీ శాసనసభ పక్ష నాయకుడిగా ఎన్నికయ్యారు. హోం మంత్రి అమిత్ షా సమక్షంలో కోల్‌కతాలో శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా, సువేందు అధికారికి అనుకూలంగానే అన్ని ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. బీజేపీ శాసనసభ పక్ష నాయకుడిగా ఎన్నికైన అనంతరం, సువేందు పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవిని కలిసి, రాష్ట్రంలో తొలి బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించారు. కాగా పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసి, 15 ఏళ్ల టీఎంసీ పాలనకు ముగింపు పలికింది.

సువేందు అధికారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకరించేనున్న నేపథ్యంలో ఆయన స్వగ్రామమైన పూర్బ మేదినీపూర్, నందిగ్రామ్ నియోజకవర్గంలో సంబరాలు మిన్నంటాయి.

**NSD**

----------------------------

**TN GOVT FORMATION TWIST**

తమిళనాడులో, టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుపై అనిశ్చితి కొనసాగుతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకేకు తమ మద్దతు ఉందని వస్తున్న వార్తలను IUML ఖండించడంతో ఈ విషయంలో కొత్త మలుపు చోటుచేసుకుంది. కాగా అంతకుముందు, నిన్న విజయ్ గవర్నర్‌ను మరోసారి కలిసి, తనకు మెజారిటీ సంఖ్యాబలం ఉందని చెబుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకే సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, ప్రొఫెసర్ ఖాదర్ మొహిదీన్ నేతృత్వంలోని IUML , తమిళగ వెట్రి కజగానికి తమ పార్టీ మద్దతు లేఖ ఇవ్వలేదని తెలిపింది. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి గవర్నర్ చర్యలు తీసుకోవాలని డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కోరి నందున తమ పార్టీ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు ఇస్తుందని IUML పార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది. అంతకుముందు, TVK సీనియర్ నాయకులు IUMLను మద్దతు కోసం రెండుసార్లు సంప్రదించారు.

**NSD**

---------------------------

**STALIN-GOVERNOR;GOVT**

మరోవైపు తమిళనాడులో అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను ప్రారంభించాలని డీఎంకే అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ గవర్నర్ విశ్వనాథ్ ఆర్లేకర్‌ను మరోసారి కోరారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారాన్ని ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రపతి పాలన విధించే ఎలాంటి ప్రయత్నాన్నైనా ముందుగానే అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా పోస్టల్ స్టాలిన్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను విడుదల చేసినందున, ప్రభుత్వం ఏర్పాటు చేయడం అనేది రాష్ట్ర సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మాత్రమే కాకుండా, ఒక ముఖ్యమైన ప్రజాస్వామ్య బాధ్యత అని కూడా అని డీఎంకే అధినేత పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**REV SOMNATH AMRIT PARV**

సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణం జరిగి 75 యేళ్లైన సందర్భంగా సోమనాథ్ అమృత్ పర్వ్ నిర్వహించనున్నారు. ఈనెల 11వ తేది సోమనాథ్ లోని ప్రభాస్ పఠన్ లో జరిగే ఉత్సవంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి జీతు భాయి వాఘాని విలేకరులతో మాట్లాడుతూ... సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ లో భాగంగా దేశ సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయ వారసత్వం ప్రతిబింబించే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ త్రివేణి హెలిప్యాడ్ నుంచి వీర హమీర్ జీ గోహిల్ విగ్రహం వరకు కిలో మీటరు మేర మెగా రోడ్ షో నిర్వహిస్తారని ఆయన తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన కళాకారులు రోడ్ షోలో తమ ప్రదర్శనలతో అలరిస్తారని చెప్పారు.

**NSD**

----------------------------

**JAISHANKAR-GUYANA**

విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ నిన్న గుయానా ఆరోగ్య మంత్రితో సమావేశమయ్యారు. భారత్-గుయానా ఆరోగ్య సంబంధాల పురోగతిపై వారు చర్చించారు. కరేబియన్‌లోని మూడు దేశాల పర్యటనలో ఉన్న జైశంకర్, గుయానా లోని జార్జ్‌టౌన్‌లో ఆరోగ్య మంత్రి డాక్టర్ ఫ్రాంక్ ఆంథోనీతో సమావేశమయ్యారు.

**NSD**

**----------------------------**

**CHILE FOREIGN MINISTER-VISIT**

చీలీ విదేశాంగ మంత్రి ఫ్రాన్సిస్కో పెరెజ్ మెకెన్నా ఈ రోజు నుండి ఈ నెల 15 వ తేదీ వరకు భారత్ లో పర్యటిస్తారు. ఢిల్లీలో రేపు నిర్వహించే ఒక కార్యక్రమంలో మెకెన్నా పాల్గొంటారు. సోమవారం ఫోరమ్ ఆఫ్ ఇండియన్ ఫుడ్ ఇంపోర్టర్స్ , ASSOCHAM నిర్వహించే వ్యాపార కార్యక్రమాలలో కూడా ఆయన పాల్గొంటారు. ఈనెల 12వ తేదీన వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమై.. సీఐఐ (CII), అలాగే సీఐఐ వార్షిక వ్యాపార సదస్సు 2026 నిర్వహించే ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో మెకెన్నా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా చర్చలు జరుపుతారు. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, మన దేశం కంటే తలసరి జీడీపీ గణనీయంగా ఎక్కువగా ఉన్న , అభివృద్ధి చెందిన దేశాలతో గత నాలుగేళ్లలో భారత్ ఎనిమిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని జనవరి 30న గోయల్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతోంది.

**NSD**

**----------------------------**

**INDIA-YEMEN**

భారత్-యెమెన్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీప్రియా రంగనాథన్, యెమెన్ మంత్రి మహమ్మద్ అల్-ఖదీమీ నిన్న న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. భారత్-యెమెన్ మధ్య సన్నిహిత ప్రజల సంబంధాలు, ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరిచే మార్గాలపై వారు చర్చించారు. ఈ పర్యటనలో యెమెన్ మంత్రి 10వ ఇండియన్ ఓషన్ డైలాగ్‌లో కూడా పాల్గొన్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలియజేసింది.

**NSD**

----------------------------

**COMMERCE SECRETARY - SWITZERLAND**

భారత్- యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛ వాణిజ్య ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలును ముందుకు తీసుకెళ్లేందుకు, అలాగే వాణిజ్య, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేసేందుకు వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ఈ నెల 6, 7 తేదీల మధ్య స్విట్జర్లాండ్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన, స్విస్ ఆర్థిక వ్యవహారాల రాష్ట్ర కార్యదర్శి బుడ్లిగర్ ఆర్టిడాతో ఈ ఒప్పందం పురోగతిని సమీక్షించి వాణిజ్య, పెట్టుబడి, నియంత్రణ సహకారాన్ని విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సంస్కరణలు, విస్తరిస్తున్న డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, పెరుగుతున్న ఉత్పాదక రంగం ద్వారా భారతదేశ ఆర్థిక అభివృద్ధిని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

----------------------------

**REV. IRAN-US CONFLICT**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అమెరికా మద్దతుతో ప్రవేశపెట్టిన తీర్మాన ముసాయిదాను ఇరాన్ తిరస్కరించడంతో హోర్ముజ్ జలసంధి వద్ద ప్రతిష్టంభన మరింత తీవ్రమైంది. ఈ ప్రతిపాదన రాజకీయ ప్రేరేపితమైనదని ఇరాన్ విమర్శించింది. ఈ తీర్మానం వివాదాన్ని పరిష్కరించడానికి బదులుగా, చట్టవిరుద్ధమైన చర్యలను సమర్థించేలా ఉందని టెహ్రాన్ వాదించింది.

యుద్ధాన్ని ముగించడం, ఇరాన్ ఓడరేవులపై అమెరికా సముద్ర దిగ్బంధనాన్ని ఎత్తివేయడం, హోర్ముజ్ జలసంధి గుండా సాధారణ నౌకాయానాన్ని పునరుద్ధరించడమే శాంతి స్థిరత్వానికి ఏకైక మార్గమని ఇరాన్ తెలిపింది. ప్రతిపాదిత తీర్మానానికి మద్దతు ఇవ్వవద్దని టెహ్రాన్ ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలకు విజ్ఞప్తి చేసింది.

కాగా అమెరికాతో పాటు బహ్రెయిన్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్‌ల మద్దతు ఉన్న ఈ ముసాయిదా తీర్మానం, ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన కారిడార్లలో

ఒకటైన జలాంతర్గామిలో నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించాలని కోరుతోంది. ఇరాన్ చర్యల కారణంగా వాణిజ్య నౌకాయానానికి ముప్పు వాటిల్లుతోందని, సముద్ర రవాణా అస్థిరపడుతుందని వాషింగ్టన్ ఆరోపించింది.

**NSD**

---------------------------

**RUSSIA-UKRAINE CEASEFIRE**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ..రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మూడు రోజుల కాల్పుల విరమణను ప్రకటించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో అప్పటి సోవియట్ యూనియన్ పోషించిన పాత్రను స్మరించుకుంటూ రష్యా జరుపుకుంటున్న విజయ దినోత్సవ వేడుకలతో ఈ తాత్కాలిక సంధికి ఏకీభవిస్తున్నటు ఆయన పేర్కొన్నారు.  ఈ రోజు నుండి ఈ నెల 11వ తేదీ వరకు ఈ కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని, ఇందులో భాగంగా ఇరు దేశాల మధ్య అన్ని రకాల సైనిక కార్యకలాపాలను నిలిపివేస్తామని ట్రంప్ తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరువైపుల నుండి 1,000 మంది ఖైదీలను పరస్పరం మార్చుకోవడం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇదే అతిపెద్ద యుద్ధమని చెప్తూ.., ఈ యుద్ధాన్ని శాశ్వతంగా ముగించే లక్ష్యంతో ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**ISRAEL-LEBANON TALKS**

అమెరికా మధ్యవర్తిత్వంతో ఈ  నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే విస్తృత చర్చలతో.. ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలు సంప్రదింపులను తిరిగి ప్రారంభించనున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రధాన ఆందోళనలను పరిష్కరించే ఒక సమగ్ర శాంతి, భద్రతా ఒప్పందాన్ని రూపొందించడానికి ఇరు దేశాల ప్రతినిధి బృందాలు సమావేశమవుతాయని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. ఈ చర్చలలో సరిహద్దుల నిర్ధారణ, మానవతా సహాయం,

పునర్నిర్మాణం కోసం నిర్దిష్ట మార్గాలు, లెబనాన్ భూభాగంలో  సార్వభౌమాధికారాన్ని పూర్తిగా పునరుద్ధరించడం వంటి అంశాలపై దృష్టి సారించే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పై కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 143 పరుగుల విజయ లక్ష్యాన్ని కోల్‌కతా నైట్ రైడర్స్.. 14.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసి.. విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఫిన్ అలెన్‌ను ప్రకటించారు. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇది వరుసగా నాలుగో విజయం. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది.

కాగా ఈరోజు జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో  జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**JEETENDRA:MS NP-I 08.05.2026**

**STALIN-GOVERNOR;GOVT**

DMK President, M.K.Stalin has again urged Governor Vishwanath Arlekar to immediately initiate constitutional procedures for the formation of  new Government in the State following the declaration of the Assembly results. Stalin's statement posted on social media appeared to preempt any move to promulgate President's rule by delaying the swearing in of a new Government. The DMK Chief pointed out that with the Election Commission already releasing the list of the elected MLAs formation of the Government is not only the need of the hour for elected representatives to take oath and carry forward the welfare of the State, but also an essential democratic responsibility.Stalin also pointed out that any delay in Government

formation should be avoided and appealed to the Governor to take immediate steps in accordance with constitutional provisions, for the establishment of the new administration.

**Joy/Chennai /MAIL/0014HRS**

**JEETENDRA:MS NP-I**
**08.05.2026**
**COMMERCE SECRETARY - SWITZERLAND**

Commerce Secretary Rajesh Agarwal visited Switzerland from 6th to 7th May to advance the implementation of the India-EFTA Trade and Economic Partnership Agreement, TEPA, and strengthen trade and investment cooperation between the two countries. During the visit, he held bilateral talks with Swiss State Secretary for Economic Affairs Helene Budliger Artieda to review the progress of the agreement and discuss measures to expand trade, investment and regulatory cooperation. Addressing discussions during the visit, Mr Agarwal emphasized the need for early resolution of implementation-related issues to ensure that businesses on both sides fully benefit from the agreement. He also highlighted India's evolving economic landscape driven by reforms, expanding digital public infrastructure and a growing manufacturing base.

The Commerce Secretary also participated in the 55th St. Gallen Symposium virtually, where discussions focused on the impact of TEPA and opportunities for deeper India-Switzerland economic engagement. In a video message, Commerce and Industry Minister Piyush Goyal said India has concluded nine Free Trade Agreements with 38 developed countries under the leadership of Prime Minister Narendra Modi, creating greater opportunities for Indian businesses, MSMEs, startups and professionals. Mr Goyal further highlighted that India's FTAs are aimed at improving competitiveness, boosting investment flows and integrating Indian industries into global value chains. He added that within 200 days of TEPA's implementation, new Indian product lines have entered the Swiss market, services trade has gained momentum and investment interest has strengthened The Ministry of Commerce and Industry said TEPA is India's first trade agreement with the EFTA economies and provides market access on over 92 per cent tariff lines covering nearly 99.6 per cent of India's exports. The agreement is expected to create opportunities across sectors including agriculture, seafood, manufacturing and services, while also supporting MSMEs, startups and technology partnerships. During the visit,

the Commerce Secretary also addressed a high-level business roundtable with representatives from leading Swiss companies and invited greater investments in sectors such as pharmaceuticals, biotechnology, clean energy, precision engineering and advanced manufacturing. **<><>ROHAN/BHANU/2343HRS**

**08.05.2026**
**INDIA-YEMEN**

Secretary (CPV&OIA) in External Affairs Ministry, Sripriya Ranganathan and Yemen's Minister of State Mohammed Al - Qadimi met in New Delhi today to further strengthen India-Yemen bonds of Friendship. They discussed the India-Yemen bilateral relationship, which is marked by close people-to-people ties, and avenues for greater cooperation. External Affairs Ministry said in a social media post that the visiting Minister also participated at the 10th edition of the Indian Ocean Dialogue.

<><>SUPARNA/2348HRS **08.05.2026**
**JAISHANKAR-GUYANA**

External Affairs Minister S Jaishankar today met Guyanese health minister and discussed the progress of India-Guyana health ties. Jaishankar, who is on a three-nation visit to the Caribbean, met Health Minister Dr Frank Anthony on a stopover in Georgetown, Guyana. Jaishankar was in Jamaica on the first leg of his tour, then went to Suriname, and will be in Trinidad and Tobago for the final leg of his visit.

PTI/0021HRS
**09.05.2026**
**IPL CRICKET**

In IPL Cricket, Kolkata Knight Riders defeated Delhi Capitals by 8 wickets at the Arun Jaitley Stadium in Delhi last night. Chasing victory target of 143 runs, Kolkata Knight Riders made 147 for the loss off two wickets in 14.2 overs. Finn Allen delivered a jaw-dropping batting masterclass to power Kolkata Knight Riders to a commanding eight-wicket victory over Delhi Capitals. Allen took 47 balls to reach his 100 as he got to his milestone with a big six in an innings studded with 5 fours and 10 maximums. Chasing victory target of 143 runs, Kolkata Knight Riders made 147 for the loss off two wickets in 14.2 overs. Finn Allen was declared

Player of the Match. This is Kolkata Knight Riders 4th straight win of the season.  Put into bat, Delhi Capitals scored 142 runs losing 8 wickets in the stipulated 20 overs. For Kolkata Knight Riders, Anukul Roy and Kartik Tyagi took two wickets each while Vaibhav Arora, Sunil Narine and Cameron Green claimed a wicket each. Earlier, Kolkata Knight Riders won the toss and opted to bowl. The win, KKR's fourth on trot, catapulted them to seventh place while the loss, DC's seventh in 11 games this season, has all but killed their chances of making the playoffs.

Today, Rajasthan Royals will face Gujarat Titans at Sawai Mansingh Stadium, Jaipur. The match will start at 7.30 pm.

**VISHAL/CB/0426**

**JEETENDRA NP-I 08.05.2026**

**CHILE FOREIGN MINISTER-VISIT**

Chile's Foreign Minister, Francisco Perez Mackenna will pay a state viist to India from 9th to  15th May. Mackenna will attend a programme in Delhi on Sunday. He will attend business events organized by Forum of Indian Food Importers and ASSOCHAM on Monday. On Tuesday, he will hold talks with Piyush Goyal, Minister of Commerce and Industry, and will attend a business event hosted by CII and the CII Annual Business Summit 2026. On Wednesday, he will hold talks with External Affairs Minister S Jaishankar, followed by a meeting with Goyal. He will then attend a Joint Meeting with Indian-Chilean Business Delegation. On Thursday, he will hold a meeting with Priyank M Kharge, Minister of Electronics, Information Technology and Biotechnology of the Government of Karnataka.The visit comes as Goyal on January 30 said that India has signed eight Free Trade Agreements (FTAs) in the past four years with developed countries, whose per capita GDP is significantly higher than India's, under the leadership of Prime Minister Narendra Modi. Addressing the ICAI World Forum of Accountants in Greater Noida, Goyal said these FTAs cover all of Europe, including the 27-nation European Union and the four-nation EFTA. He further said that India is likely to conclude an FTA with Chile soon, which would help secure critical minerals essential to the country's growth and industrial needs.

**ANI/0205HRS**

**JEETENDRA:MS** **NP-I**
**08.05.2026**
**TN GOVT FORMATION TWIST:**

In Tamil Nadu, the uncertainty over formation of government under TVK chief C. Joseph Vijay continues. The new twist came as IUML has rejected the reports of its support to TVK to form the governmemt. In another development, reports are also coming that the swearing in ceremony which was to take place tomorrow, will not be held. Earlier,TVK had claimed that the Actor-turned politican is all set to form the Government as he again met the governor today and staked claim to form the government saying that he has majority numbers.

Meanwhile, the Indian Union Muslim League headed by Prof.Khader Mohideen has said that his party has not given a letter of support to Tamizhaga Vetri Kazhagam. In a press release, the Party said that it supports the formation of a new Government as DMK Chief MK.Stalin desired that the Governor should take steps to facilitate the swearing in of a new Government. Earlier, TVK's senior leaders had approached IUML twice for support. It means that TVK needs a letter of support from VCK which said that it will be presented tomorrow. In the meantime , one of the VCK MLA Vanni Arasu has tweeted that the party will also take part in the Government. In another surprise move, the meanwhile AMMK Party leader TTV Dhinakaran approached the Governor and submitted a letter of support from S.Kamaraj, the lone MLA elected from Mannarkdui to make Edappadi Palanisamy, AIADMK General Secretray as the Chief Minister of Tamilnadu.

**TRIPTI/JOY/CHENNAI/MAIL/2215HRS**

**SHUKLA** **MP-II**
**09.05.2026**

**RUSSIA-UKRAINE CEASEFIRE**

US President Donald Trump has announced a three-day ceasefire between Russia and Ukraine, noting that the temporary truce coincides with Russia's Victory Day celebrations commemorating the then-Soviet Union's role in World War II. In a post on Truth Social, Trump said the ceasefire would take place from May 9 to 11 and would include a suspension of "all kinetic activity" between the two countries. Trump stated that the request for the temporary truce was made directly by him and

noted that the agreement will also include a prisoner exchange involving 1,000 prisoners from each side. The US President further noted that the discussions are currently underway aimed at permanently ending the war, which he described as the "biggest" since World War II. Victory Day is the most important non-religious holiday in Russia, observed annually on May 9 to mark the then-Soviet Union's victory over Nazi Germany in World War II, referred to in Russia as the Great Patriotic War (1941-1945). The day commemorates the millions of Soviet lives lost during the war and is celebrated with full-scale military parades, showcasing Russia's military prowess.However, cadets and military hardware columns will not participate this year due to the current operational situation. **CB/ANI/0434**

**SHUKLA MP-I**
**09.05.2026**
**WB - SWEARING-IN**

Suvendu Adhikari will take oath as first BJP Chief Minister of West Bengal today. The oath-taking ceremony will be held at the Brigade Parade Ground in Kolkata. Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, BJP president Nitin Nabin, Union ministers, and chief ministers of all NDA-ruled states are expected to attend the swearing-in ceremony.Earlier yesterday, Mr Adhikari was elected the leader of the State BJP legislature party. The legislature party meeting was held in Kolkata in the presence of Home Minister Amit Shah. Mr. Shah, who presided over the meeting, said that all the proposals were received in favour of Suvendu Adhikari. Following his election as BJP legislature party leader, Mr Adhikri met West Bengal Governor R N Ravi and staked claim to form the first BJP-led government in the state.

The BJP registered a historic victory in Assembly elections, ending TMC’s 15-year rule. Chief Minister-designate Suvendu Adhikari’s home town in Purba Medinipur and his constituency Nandigram erupted in celebrations after news of his election as leader of the BJP legislature party reached the district. In Nandigram, victory processions with loud music went around every part of the block amid spraying of gulal and garlanding of photos of Mr. Adhikari, Prime Minister Modi and Home Minister Amit Shah put up in e-rickshaws, autorickshaws and other vehicles.

**AGENCIES/NET/CB/0422**

**SHUKLA MP-II**
**09.05.2026**

**ISRAEL-LEBANON TALKS**

Israel and Lebanon will resume negotiations with two days of intensive talks facilitated by the US on May 14 and 15. US State Department said, delegations from both countries will meet in order to form a comprehensive peace and security agreement that substantively addresses the core concerns of both countries. Discussions are expected to address the delineation of borders, concrete pathways for humanitarian relief and reconstruction, and the full restoration of Lebanese sovereignty throughout its territory. The State Department also said that comprehensive peace is contingent on the full restoration of Lebanese state authority and the complete disarmament of Hezbollah.

**CB/NET/0437**

**SHUKLA MP-II**
**09.05.2026**

**REV. IRAN-US CONFLICT**

The standoff over the Strait of Hormuz has intensified after Iran rejected a US-backed draft resolution at the United Nations Security Council, calling it flawed and politically motivated. Tehran argued that the proposal will legitimise unlawful actions rather than help resolve the conflict.

Iran said the only path towards stability is ending the war, lifting the US maritime blockade on Iranian ports and restoring normal shipping through the Strait of Hormuz. Tehran has appealed to UN member states not to support the proposed resolution.

The draft resolution, backed by the United States along with Bahrain, Saudi Arabia, UAE, Kuwait and Qatar, seeks to protect freedom of navigation in one of the world's most critical energy corridors. Washington has accused Iran of threatening commercial shipping and destabilising maritime traffic.

Iran's military said US forces targeted an Iranian oil tanker and another vessel near Fujairah port in the UAE, while American air strikes reportedly hit civilian areas in Bandar Khamir, Sirik and Qeshm Island. Iranian air defence systems were also active over western Tehran.

The US military stated that its naval forces in the Strait of Hormuz

faced missile, drone and fast-boat attacks by Iranian forces. According to Washington, US troops responded by intercepting threats and targeting facilities linked to attacks on American assets. More from our correspondent:

**V/C-VINOD KUMAR**

***Adding to the human cost of the escalating maritime conflict, India's mission in Dubai expressed grief over the death of an Indian crew member aboard a vessel, describing it as an unfortunate incident at sea.Separately, Iran seized a tanker in the Gulf of Oman, while Washington said it had disabled two vessels on the same day. The developments highlight the growing volatility of the maritime front in the conflict, with commercial shipping, energy supplies and the safety of international crews increasingly caught in the crossfire between the two sides, even as diplomatic efforts continue for a negotiated pause in tensions.***

***Despite Friday's cascade of incidents, diplomatic channels have not formally collapsed. The proposed 14-point US-Iran framework - which would pause hostilities and open 30 days of final negotiations on Iran's nuclear programme, sanctions, and Strait of Hormuz transit arrangements - remains on the table. Tehran has not yet formally responded, and both sides continue to frame their military actions as defensive while leaving the door open to talks.***

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0537**

**REV SOMNATH AMRIT PARV**

Somnath **Amrit** Parv will be celebrated to mark the 75th anniversary of the reconstruction of Somnath Temple. The Prime Minister Narendra Modi will participate in the Somnath **Amrit** Parv on the 11th of this month at Prabhas Patan, Somnath. Speaking to the media, State cabinet Minister Jitu Bhai Vaghani said as part of the Somnath Swabhiman Parv, various events will be organised at Somnath showcasing India's rich cultural and heritage traditions. He said on 11th May, the Prime Minister will lead a one-kilometre-long mega roadshow from the Triveni Helipad to the statue of Veer Hamirji Gohil. The roadshow will feature cultural performances by various artists, including traditional dances representing the diverse cultures of different Indian states.

During his visit, Mr. Modi will perform the 'Kumbhabhishek,' 'Dhvaj

Puja,' and 'Maha Puja' at the Somnath temple. A spectacular air show by the Surya Kiran team and a shower of flower petals by helicopters over the temple will be the major highlights of the event. Following the spiritual ceremonies, the Prime Minister is scheduled to address a large public gathering at Sadbhavana Ground. Despite repeated destructive attacks, the Somnath Temple continues to stand as a symbol of self-respect and courage. 75 years ago, on 11th May, the reconstructed temple was inaugurated by India's first President, Dr Rajendra Prasad.

**<><>Aparna Khunt, Ahmedabad, MAIL, 1759**